
" అంతరాత్మ 'ఇది తప్పు' అని చెప్పినా, ఇతరుల మెప్పు కోసమో, తాత్కాలిక ప్రయోజనం కోసమో ఒకరికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం అనైతికం "

మహాత్మా గాంధీ

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 31 | బుధవారం 25 జూన్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ప్రధానిని ప్రశంసించిన
# కాంగ్రెస్ ఎంపి శశిథరూర్

- ప్రముఖ ఆంగ్ల పత్రిక ది హిందూలో వ్యాసం
- ఎక్స్ వేదికగా పోస్టు చేసిన ప్రధాని కార్యాలయం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 24:



పెహల్గామ్ దాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్‌ని ప్రారంభించింది. ఆ తర్వాత ఉగ్రవాదంపై భారత వైఖరిని వెల్లడించేందుకు ప్రతిపక్షనేతల నాయకత్వంలో ఏడు బృందాలు ప్రపంచ దేశాల్ని కలిశాయి. ఈ అనుభవాలపై తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ప్రముఖ ఆంగ్ల పత్రిక ది హిందూకి వ్యాసాన్ని రాశారు. ఆ వ్యాసంలో శశిథరూర్ ప్రధాని మోడీ శక్తిని, తన చైతన్యాన్ని, ఇతర దేశాలతో సన్నిహితంగా ఉండడాన్ని ప్రశంసించారు. ఈ విషయంలో ప్రధానికి మరింత మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు చేసింది.

కాగా, ప్రధాని చర్యలపై విమర్శించే కాంగ్రెస్ నేతలు ఆ పార్టీలో కీలకనేత అయిన శశిథరూర్ మోడీని ప్రశంసించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. - మిగతా 2లో..




## విమాన ప్రమాదంలో
# అధికారికంగా 275 మంది మృతి

**- 241 మంది విమానంలో ఉండగా, 34 మంది విమానం దూసుకెళ్లిన చోట..**

న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, జూన్ 24

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదంలో చనిపోయిన వారి సంఖ్యను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మొత్తంగా ఈ దుర్ఘటనలో 275 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 241 మంది విమానంలో ఉండగా, 34 మంది విమానం పడిన చోట ఉన్నారని గుజరాత్ ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. ఈ ప్రమాద మృతులకు సంబంధించి ఇది మొదటిసారి అధికారిక సంఖ్య. జూన్ 12న లండన్‌కు వెళ్లే విమానం కూలిపోయినప్పటి నుండి, మొత్తం మరణాల సంఖ్య గురించి అధికారిక ప్రకటన రాలేదు. డీఎన్‌ఏల నమూనాలు సరిపోయిన తర్వాతే మృతుల సంఖ్యను ప్రకటిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రమాద సమయంలో పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అధికారికంగా చెప్పిన ప్రకటనలో ప్రభుత్వం.. అన్ని మృతదేహాలను ఇప్పుడు వెలికితీశామని, ఇప్పటివరకు 260 మృతదేహాలను డీఎన్ఏ నమూనా ద్వారా, ఆరు ముఖ గుర్తింపు ద్వారా గుర్తించామని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. మరణించిన వారిలో 120 మంది పురుషులు, 124 మంది మహిళలు, - మిగతా 2లో..



## జగన్ ప్రతీ విషయంలోనూ
# ప్రజలను మోసం చేశారు

- నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పర్యటనలో సింగయ్య మృతి ఘటనపై తీవ్ర ఆవేదన, బాధ్యత జగన్‌దేనని ఆరోపణ
- జగన్‌కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం

నెల్లూరు - సూర్య వాస్తవం, జూన్ 24:

జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని వైఎస్ షర్మిల మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనంలోకి వచ్చిన పరిస్థితి లేదని... ఇప్పుడేమో జనసమీకరణతో బలప్రదర్శన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## రాజధాని అమరావతిలో
# మరోసారి భూసమీకరణ..

- గతంలో పునాదులు పడ్డ భవనాల నిర్మాణం పూర్తికి తొలి ప్రాధాన్యం
- మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు, 4687 మినీ అంగన్వాడీల అప్‌గ్రేడ్‌కు ఆమోదం
- కాగ్నిజెంట్ సంస్థ ఏర్పాటుకు విశాఖలో భూమి, రూ.1582 కోట్ల పెట్టుబడులకు ఓకే
- టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం
- పొగాకు కొనుగోలుకు రూ.273 కోట్లు, వచ్చే ఏడాది క్రాప్ హాలిడే

అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 24:

రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం మరోసారి భూసమీకరణ చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.



భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఒకే రకమైన నిబంధనలతో ఈ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ఆయన మీడియాకు వివరించారు.

**అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

అమరావతిలో చేపట్టబోయే భూసమీకరణ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలను సవరించినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ), సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జలవనరుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామన్నారు. అసైన్డ్, దేవాదాయ, లంక భూముల విషయంలో జాయింట్ కలెక్టర్ (జేసీ) ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేయించి, సర్వే సమయంలో సరిహద్దుల వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య - మిగతా 2లో..

# తక్షణమే చర్యలు తీసుకోండి

- ఓ సామాన్యుడు చేసిన పోస్ట్‌కు మంత్రి లోకేష్ క్విక్ రియాక్షన్.. వారికి సీరియస్ వార్నింగ్

అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 24:



సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఎంతో చురుగ్గా ఉంటారు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్. ఏపీ ప్రభుత్వ పాలనకు సంబంధించిన అనేక విషయాలను ఎక్స్ వేదికగా ప్రజలతో పంచుకుంటుంటారు. ఇప్పుడు తాజాగా ఓ సామాన్యుడు చేసిన పోస్ట్‌కు వెంటనే స్పందించారు మంత్రి. పార్వతీపురం జిల్లాలోని ఓ స్కూల్‌లో జరిగిన విషయాన్ని శ్యామ్ అనే వ్యక్తి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం పెద్దపెంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్ విద్యార్థులను రాజకీయ నిరసనకు తీసుకెళ్లారని.. తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఏడుగురు విద్యార్థులు గాయపడ్డారని మంత్రికి తెలిపారు శ్యామ్. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పోస్ట్‌పై వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. ఇది చాలా దారుణమన్నారు.పిల్లల భవిష్యత్‌తో ఎవరూ ఆడుకోవద్దని.. ఇలా చేసే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలాగే గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని కూడా మంత్రి లోకేష్ రీ పోస్ట్ చేశారు. - మిగతా 2లో..



## వైసీపీ అధినేత జగన్‌పై
# మరో కేసు నమోదు

- గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ
- జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు
- 41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు

2లో



## పరామర్శ పేరుతో
# అరాచకం సృష్టించిన జగన్

- సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట - సూర్య వాస్తవం, జూన్ 24:

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ ప్రజాప్రతినిధులు మరోసారి మండిపడ్డారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో బెట్టింగ్ రాయుడి కుటుంబం పరామర్శకు వైఎస్ జగన్ రావడం సిగ్గు చేటని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. పరామర్శ పేరుతో వచ్చి.. అరాచకం సృష్టించాడంటూ జగన్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని రాజుపాలెం మండలం కొత్తూరులో 2లో

## ప్రధానిని ప్రశంసించిన
# కాంగ్రెస్ ఎంపి శశిథరూర్

(మొదటిపేజీ తరువాయి)

శశిథరూర్ బిజెపిలోకి చేరతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై ఆయన స్పందించారు. తాను రాసిన వ్యాసంలో ఆపరేషన్ సింధూర్ విజయాన్ని వివరిస్తోందని, అన్ని పార్టీల ఐక్యతను చాటిచెబుతోందని శశిథరూర్ అన్నారు. పెహల్గామ్ దాడి తర్వాత ఇతర దేశాలతో సంబంధాలు బలపరచుకోవడంలో మోడీ తన శక్తిని, చైతన్యాన్ని ప్రదర్శించిన విషయాన్నే తాను ఈ వ్యాసంలో ప్రస్తావించానని ఆయన అన్నారు. ఇది బిజెపి లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించింది కాదు.. భారత విదేశాంగ విధానం గురించి మాత్రమేనని అన్నారు. తాను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పానని ఆయన గుర్తు చేశారు. తన వ్యాఖ్యలు బిజెపిలో చేరికకు సంకేతం కాదని, జాతీయ ఐక్యతకు సంబంధించిందని ఆయన పేర్కొన్నారు.

## విమాన ప్రమాదంలో
# అధికారికంగా 275 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

16 మంది పిల్లలు ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు 256 మృతదేహాలను కుటుంబాలకు అప్పగించారు. మిగిలిన మృతదేహాల డీఎన్ఏ గుర్తింపు ఇంకా కొనసాగుతోంది. లండన్‌కు వెళ్తున్న బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కిందికి దిగిపోతూ విమానాశ్రయానికి దగ్గర్లోని మేఘని నగర్ బిజె మెడికల్ కాలేజీ నివాస భవనంలోకి దూసుకెళ్లింది. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణీకుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. 11ఏ సీటులో కూర్చున్న బ్రిటిష్ ఇండియన్ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. కాగా, ఈ ప్రమాదానికి కారణమేమిటో ఇంకా తెలియరాలేదు. విమానం బ్లాక్ బాక్స్‌ను నిపుణులు పరిశీలిస్తున్నారు. బ్లాక్ బాక్స్ దెబ్బతిన్నదని, డేటా వెలికితీత కోసం విదేశాలకు పంపవచ్చని వచ్చిన మీడియా రిపోర్టుల గురించి అడిగినప్పుడు, పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అవన్నీ ఊహాగానాలేనని చెప్పారు. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉందని, ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో లేదా %ూూ×దీ% పరిశీలిస్తోందని తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా పలు తక్షణ చర్యలకు ఉపక్రమించింది. అంతర్జాతీయ విమానాల కోసం వైడ్-బాడీ విమానాల వాడకాన్ని 15 శాతం తగ్గించింది. దీంతో పాటు అనేక భద్రత, ప్రమాద నివారణ చర్యలను చేపట్టింది. ఈ చర్యలు జూన్ 20 నుండి జూలై మధ్య వరకు కొనసాగుతాయి.

## వైసీపీ అధినేత జగన్‌పై
# మరో కేసు నమోదు

- గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ
- జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు
- 41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు

**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 24:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

పూర్తి వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు. కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

# ఏపీ పీజీ ఈసెట్ ఫలితాలు విడుదల




**విశాఖపట్నం - సూర్య వాస్తవం, జూన్ 24:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, ఫార్మసీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎపి పీజీఈసెట్ %-% 2025 పరీక్ష ఫలితాలను ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ మంగళవారం విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 సబ్జెక్టులకు నిర్వహించిన ఈ పరీక్షలో 93.55 శాతం మంది అర్హత సాధించారు. పరీక్షకు 14,231 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 11,124 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 5491 మంది పురుషులు, 5753 మంది బాలికలు ఉన్నారు. పురుషుల ఉత్తీర్ణత 92.58 శాతంగా, బాలికల ఉత్తీర్ణత 94.5 శాతంగా ఉంది. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఎయు రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావు, ఎపి పీజీఈసెట్ కన్వీనర్ ఆచార్య పి.మల్లికార్జునరావు, పలువురు డీన్‌లు పాల్గన్నారు. ఫలితాలను ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ర్యాంకులు సాధించిన వారిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ సామాజిక మాధ్యమం వేదికగా అభినందించారు.

## రాజధాని అమరావతిలో
# మరోసారి భూసమీకరణ..

(మొదటిపేజీ తరువాయి)

సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పునాదులు వేసి, ఆగిపోయిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడంపై కేబినెట్ దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే టెండర్లు దక్కించుకున్న జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ), హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ బాధ్యతలను ఎన్‌సీసీ, ఎల్ అండ్ టీ, షాపూర్ పల్లోంజీ సంస్థలకు అప్పగించనున్నట్లు తెలిపారు. సీఆర్‌డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసిందన్నారు. రాజధాని అమరావతిలో అన్ని హంగులతో కూడిన ఒక కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం సూత్రప్రాయంగా అంగీకరించింది. అమరావతిలోని ఈ3 రోడ్డును జాతీయ రహదారి 16కు అనుసంధానించేందుకు అవసరమైన రూ.682 కోట్ల విలువైన టెండర్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

**పలు కీలక నిర్ణయాలు, కేటాయింపులు**

మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు పార్థసారథి వివరించారు. రాష్ట్రంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, పురపాలక శాఖలో 40 బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు పచ్చజెండా ఊపిందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. భవన నిర్మాణ చట్టంలోని నిబంధనలను సరళీకరించి, సులువుగా అనుమతులు లభించేలా కొన్ని సవరణలు చేశారు.

టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి క్రీడా కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. తిరుపతి జిల్లా వడమాలపేటలో 12.07 ఎకరాల భూమిని పర్యాటక శాఖకు బదిలీ చేసేందుకు అనుమతించారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోట వద్ద రిసార్టుల నిర్మాణం కోసం 50 ఎకరాల భూమిని కేటాయించారు. శ్రీశైలం డ్యామ్, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీల భద్రతా పనుల కోసం రూ.350 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపారు. ఇరు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరేలా పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని కూడా నిర్ణయించారు. విజయవాడలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణ నిర్వహణ బాధ్యతలను సాంఘిక సంక్షేమ శాఖ నుంచి ఏపీ సాంస్కృతిక విభాగానికి బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను సాంస్కృతిక విభాగం ద్వారా నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో పెట్టుబడులపై తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా, విశాఖపట్నం మధురవాడలో 22.19 ఎకరాల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థ ఏర్పాటుకు, తద్వారా రూ.1,582 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. రాష్ట్రవ్యాప్తంగా 4,687 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రివర్గం అంగీకరించింది. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేందుకు రూ.273.17 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చారు. రాష్ట్రంలో 20 మిలియన్ టన్నుల పొగాకును ప్రభుత్వమే సేకరించాలని, వచ్చే ఏడాది పొగాకు సాగుకు క్రాప్ హాలిడే ప్రకటించాలని కేబినెట్ నిర్ణయించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

## పరామర్శ పేరుతో
# అరాచకం సృష్టించిన జగన్

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు విగ్రహాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలుతోపాటు కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. వైఎస్ జగన్ వల్లే వైసీపీ ఉప సర్పంచ్ నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. పరామర్శ పర్యటన పేరుతో తాజాగా ముగ్గురి మృతికి వైఎస్ జగన్ కారణమయ్యారని విమర్శించారు. మృతుల కుటుంబాలకు సమాధానం చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా కన్నా లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. రెంటపాళ్లలో పరామర్శ పేరుతో సత్తెనపల్లిలో వైఎస్ జగన్ రెడ్డి అలజడి సృష్టించారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఆరోపించారు. అట్టహాసంగా వైఎస్ జగన్ చేసిన ర్యాలీ కారణంగా.. అంబులెన్స్ ఆలస్యం కావడంతో ఒకరు మృతి చెందారన్నారు. అలాగే మరో ఇద్దరు మృతి చెందారని వివరించారు. ఒకరు పరామర్శకు వచ్చి.. ముగ్గురు చావులకు కారణమయ్యారంటూ వైఎస్ జగన్‌పై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మండిపడ్డారు. ఈ పర్య టనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు వీరు శంకుస్థాపనలు చేశారు. జూన్ 18వ తేదీన పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి మండలం రెంట్లపాళ్లలో వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం అతడి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అయితే ఈ పర్యటనకు వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన నివాసం నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. ఆ క్రమంలో ఏటుకూరు బైపాస్ వద్ద జగన్ ప్రయాణిస్తున్న కారు కింద సింగయ్య అనే వృద్ధుడు పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అలాగే ఈ పర్య టనలో మరో వైసీపీ కార్యకర్త సైతం సొమ్మసిల్లి పడిపోయి.. మరణించాడు. ఇక ఈ పర్యటనకు వస్తున్న వైఎస్ జగన్‌ను చూసేందుకు రహదారిపైకి ప్రజలు భారీగా చేరుకున్నారు. అదే సమయంలో ఒంగోలులో తీవ్ర అనారోగ్యానికి గురైన టీడీపీ కార్యకర్తను అంబులెన్స్‌లో గుంటూరుకు అతడి కుటుంబ సభ్యులు తరలిస్తున్నారు. కానీ జగన్ పర్యటన కారణంగా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో.. అంబులెన్స్ ముందుకు కదల్లేదు. దీంతో అతడు సైతం మరణించాడు. రెంటపాళ్ల పర్యటనతో ముగ్గురు మరణానికి కారణమయ్యాడంటూ వైఎస్ జగన్‌పై ఇప్పటికే పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

# తక్షణమే చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

**శ్యామ్ ట్వీట్ ఇదే..**

'గౌరవనీయులైన విద్యాశాఖా మంత్రి లోకేష్‌కు.. పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం పెద్దపెంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లో జరిగిన ఆందోళనకర సంఘటన గురించి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. నిన్న స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసనకు తీసుకెళ్లారు. షాకింగ్‌గా.. ఎంఈవో, హెచ్‌ఎం ఈ రాజకీయ నిరసనకు విద్యార్థులను అనుమతించారు. తిరిగి వస్తుండగా జరిగిన ఒక దుర్ఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయపడి ఆసుపత్రిలో చేరారు. వీరిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఎంఈవో, హెచ్‌ఎం బాధ్యతారహిత ప్రవర్తనపై తీవ్ర ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థుల భద్రతను ఫణంగా పెట్టి, స్కూల్ సమయంలో రాజకీయ నిరసనకు అనుమతించడం చట్ట విరుద్ధం. ఈ సంఘటనపై వెంటనే విచారణ జరిపి బాధ్యులైన ఎంఈవో, హెచ్‌ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించలేం. త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాను' అంటూ శ్యామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## జగన్ ప్రతీ విషయంలోనూ
# ప్రజలను మోసం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు వర్తించవా? మూడు వాహనాలకు అనుమతి ఉంటే, ఏకంగా ముప్పై వాహనాలతో వెళుతున్నారు. కార్ల కింద అమాయకులను నలిపేస్తూ, మానవత్వం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె దుయ్యబట్టారు. "రుషికొండలను ఎందుకు బోడిగా మార్చారు? మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, మద్యం కుంభకోణానికి ఎందుకు పాల్పడ్డారు?" అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉందని భావించే అధిష్ఠానం తనను ఇక్కడికి పంపిందని షర్మిల తెలిపారు. తనకు, జగన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలతో పోలిస్తే చాలా చిన్నవని ఆమె అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తమ మధ్య విభేదాలు తలెత్తాయని ఆమె వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడగలిగే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో పనులకు విద్యార్థులు

**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 24:** విద్యాదీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువులు మానుకుని పనులకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగ భృతి, వసతిదీవెన పథకాలపై ప్రభుత్వ స్పందన లేదని అన్నారు. రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన కింద మొత్తంగా రూ.5,400 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. చేయాల్సింది చేయకుండా ఎగ్గొట్టినందుకు ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదంతో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలనుకోవడం విద్యార్థులు చేసిన తప్పా అని ప్రశ్నించారు. రోజురోజుకూ ప్రభుత్వ అబద్ధాలు, మోసాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఏడాది కాలంలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.



## బనకచర్లపై మంత్రులకు
# సీఎం కీలక ఆదేశాలు

**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 24:**

కొందరు మంత్రులు సక్రమంగా డీఆర్సీ సమావేశాలు ఎందకు నిర్వహించట్లేదంటూ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మంత్రుల వైఖరి ఇలా ఉంటే సరికాదని అన్నారు. జిల్లాలకు వెళ్లినప్పుడు ప్రభుత్వ పరంగా ఇచ్చిన హామీలపై ఇన్‌చార్జ్ మంత్రులు సమీక్షించాలని ఆదేశించారు. హామీల అమలు పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక రూపొందించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

అమరావతి: పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్ట్ అంశంలో ఎలాంటి రెచ్చగొట్టే ధోరణి వద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సామరస్యంగానే సమస్యను పరిష్కరించుకోవాలన్నది ఏపీ ప్రభుత్వ అభిమతమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ రాద్దామని పలువురు మంత్రులు సూచించారు. సందర్భానుసారంగా సరైన సమయంలో నిర్ణయం తీసుకుని స్నేహపూర్వకంగా సమస్య పరిష్కరించుకుందామని అన్నారు. హామీల అమలుకు సంబంధించి ఆర్థిక అంశాలు, ఆర్థికేతర అంశాలను వేరు చేయాలని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

ఆర్థికంగా ముడిపడని హామీలు రెండునెలల్లో అమల్లోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు డీఆర్సీ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొందరు మంత్రులు సక్రమంగా డీఆర్సీ సమావేశాలు ఎందుకు నిర్వహించట్లేదంటూ సీఎం ప్రశ్నిచారు. మంత్రుల వైఖరి ఇలా ఉంటే సరికాదని అన్నారు. జిల్లాలకు వెళ్లినప్పుడు ప్రభుత్వ పరంగా ఇచ్చిన హామీలపై ఇన్‌చార్జ్ మంత్రులు సమీక్షించాలని ఆదేశించారు. హామీల అమలు పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. అనకాపల్లిలో ఆరెస్సాల్ స్టీల్ పరిశ్రమ పనులు అక్టోబర్‌లో ప్రారంభించి తొలిదశను 2028కల్లా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు సీఎం చంద్రబాబు.

విజయవాడలో అంబేద్కర్ విగ్రహం నిర్వహణ బాధ్యతను పర్యాటక శాఖకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. గత జగన్ ప్రభుత్వం అంబేద్కర్ ప్రాజెక్ట్‌ను అసంపూర్తిగా వదిలేసిందని మంత్రులు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తాను 24/7 అందుబాటులో ఉంటానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 15శాతం వృద్ధిరేటు లక్ష్యాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకుని పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పనుల్లో వేగం పెంచాలని మంత్రులకు సీఎం ఆదేశించారు. కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సబ్జెక్ట్‌పై ఎంత పట్టు సాధిస్తే అంత వేగంగా అభివృద్ధిని పరుగులెత్తించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సంపాదకీయం

### 11 ఏళ్లలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి



ప్రధాని నరేంద్ర మోదీ 26 మే 2014న ప్రమాణ స్వీకారం చేసిన ప్పుడు చాలామంది ఆయ నను రాజకీయ 'విఘాతకారి'గా చూశారు. పదకొండు సంవత్సరాల తరువాత ఆయన కొత్త భారతీయ ఏకాభిప్రాయానికి రూప శిల్పిగా నిలిచారంటే నిజమైన ప్రగతి శీలవాదులు ఒప్పుకొని తీరవ లసిందే. ఆయన చూపించిన ప్రజాపాలనలోని నిర్ణయాత్మకత, పేదలకు గౌరవం, క్షమాపణ లేని జాతీయ విశ్వాసం వంటి వాటివల్ల ఒకప్పటి అసాధ్యాలు ఇప్పటికి సుసాధ్యమవుతున్నాయని చెప్పాలి. ఈ పదకొండు సంవత్సరాలు కే వలం ఎన్నికల విజయాల చరిత్ర మాత్రమే కాదు ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, దౌ త్యం వంటి విషయాల్లో వ్యవస్థాగత పరివర్తనను ఒక అరుదైన రికార్డుగా ఒప్పుకోక తప్పదు. ఈ మోదీ యుగాన్ని విభిన్నంగా చేసేది సాధించిన దానిద్వారా మాత్రమే కాదు, అధిగమించిన సవాళ్ల స్వభావం ద్వారా కూడా విశ్లేషించవలసి ఉంటుంది.భారతదేశానికి వారసత్వంగా వచ్చిన ఆర్థిక గందరగోళం, లోతైన సంస్థాగత అపనమ్మకం, అంతర్గత తిరుగుబాట్లు, శత్రు సరిహద్దులు, ప్రపంచ మహమ్మారి, దేశంలోని వెలుపల శక్తివంతమైన వర్గాల నుంచి నిరంతర సైద్ధాంతిక ప్రతిఘటనల ను ఎదుర్కొంది. అయినప్పటికీ ప్రతి మలుపులోనూ, ఈ ప్రభుత్వం ఎగవేతతో కాదు స్పష్టత, దృఢ నిశ్చయంతో స్పందించింది.2013లో భారతదేశం 'ఫ్రాజిల్ ఫై వ్' (టర్కీ, బ్రెజిల్, ఇండియా, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా) ఆర్థిక వ్యవస్థలలో ఒకటి గా ముద్ర సంపాదించుకున్నది. అప్పట్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండింది. పెట్టుబడి సెంటిమెంట్ తక్కువగా ఉండేది.ఒక రకంగా చెప్పాలంటే, నిర్ణయం తీసుకోవ డం దాదాపు స్తంభించి పోయిన పరిస్థితి అది. కానీ, నేడు భారతదేశం అత్యంత వే గంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగిం ది. ప్రపంచ మందగమనాల మధ్య కూడా స్థిరమైన 7%+ వృద్ధిరేటును నమోదు చేస్తున్నది. మన దేశం ఇప్పుడు ప్రపంచంలో ఐద వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2027 నాటికి జపాన్, జర్మనీలనూ మరింతగా అధిగమించడానికీ సిద్ధంగా ఉంది. 2014 నుం చి జీడీపీ రెట్టింపు కంటే ఎక్కువైంది. విదేశీ నిల్వలు 650 బిలియన్ అమెరికన్ డాలర్ల ను దాటాయి. వ్యాపారం చేయడంలో సౌ లభ్యంలో భారతదేశం డజన్ల కొద్దీ ర్యాంకులకు ఎగబాకింది. తయారీ, మౌలిక సదు పాయాలలోకి భారీ మూలధనం ప్రవహించింది.11ఒకప్పుడు చెదిరిపోయిన పెట్టు బడి ఇంజిన్ మళ్ళీ సజీవంగా ఉంది. ఎం దుకంటే, ప్రజలతోపాటు మార్కెట్‌లోనూ విశ్వాసం పునరుద్ధరణకు నోచుకుంది. ఈ వృద్ధి స్వయంచాలకంగా జరగలేదు. ఇది ఒక రకంగా కఠినమైన, తరచుగా రాజకీయంగా సాహసోపేత నిర్ణయాల ద్వారానే సాధ్యమైనట్టుగా చెప్పాలి.వాటిలో నోట్ల రద్దు, జీఎస్‌టీ, దివాలా, దివాలా స్మృతి (ఇన్సాల్వెన్సీ, బాంక్రప్ట్సీ కోడ్) బ్యాంకింగ్ రంగాన్ని శుభ్ర పరచడం వంటివి ప్రధా నం. వీటి తర్వాత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే దేశం ముందడుగు వేసింది. ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్‌ఐ) పథకాలు, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండి యా –వంటివి నిర్మాణరంగాన్ని గణనీయ స్థాయిలో వృద్ధిలోకి తీసుకువచ్చాయి. భారతదేశం ఇప్పుడు తన సొంత స్మార్ట్‌ఫోన్‌లను ఉత్పత్తి చేస్తోంది. రక్షణ పరికరా లను ఎగుమతి చేస్తోంది. సెమీకండక్టర్ ప్లాంట్లను ఆకర్షిస్తోంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచంలోనే ఉన్నత స్థితికి చేరుకుంది. ఇది ఇకపై వినియోగ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, బిల్డ ర్ల ఆర్థిక వ్యవస్థగానూ మారుతున్నది. మో దీ పాలనా నమూనా పాత టాప్–డౌన్ పో షక వ్యవస్థను తిరస్కరించింది. బదులుగా, ఇది సంతృప్త డెలివరీ విషయంలో పందెం కాసిందనే చెప్పాలి. ఫలితాలు భారత చరిత్రలో అపూర్వమైనవిగా విశ్లేషకుల ప్రశం సలు పొందాయి.జల్ జీవన్ మిషన్ కింద రూ.12 కోట్ల కు పైగా కుళాయి కనెక్షన్లు దేశప్రజలకు అందాయి. స్వచ్ఛ భారత్ కింద రూ.11 కో ట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మితమైనాయి. ఉజ్వల కింద రూ.9 కోట్లకు పైగా గృహాల వారు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లతో ప్రయోజనం పొందారు.పీఎం ఆవాస్ యోజన కింద రూ.3 కోట్లకు పైగా ఇళ్లు మంజూరైనాయి. ఆయుష్మాన్ భారత్ కింద రూ. యాభై కోట్ల మంది భారతీయులు లబ్ధి పొందారు. కొవిడ్ మహమ్మారి సమయంలోనూ 'పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న' యోజ న కింద 80 కోట్లమంది ఉచిత రేషన్ పొందారు. ఇవన్నీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపిణీ అయ్యాయి. ఆధార్, మొబైల్ కనెక్టివిటీ వెన్నెముకగా ఆయా పథకాలలో అవాంఛనీయ మధ్యవర్తులకు అవకాశం లేకుండా పోయింది. సంక్షేమం అన్నది ఒక హక్కు ఆధారితంగా మారింది. అంత్యోదయ యోజన ప్రధాన భూమికగా– ఏ భారతీయుడు కూడా అభివృద్ధిలో వెనుకబడి ఉండకూడదన్నది ము ఖ్య లక్ష్యంగా నిలబడింది. పేదరికం, నిర్ల క్ష్యం సాధారణీకృతమైన భారతదేశంలో నిజంగానే వీటన్నింటినీ ఒక నాగరిక దిద్దుబాటు చర్యలుగా అభివర్ణించవలసిందే.దశాబ్దాలుగా ఆర్టికల్ 370 రద్దును చా లా సున్నితమైందిగానే కాక చాలా ప్రమాదకరమైంది గానూ పలువురు భావించా రు. కానీ, 2019 ఆగస్టు 5న ఆ సమీకరణం శాశ్వతంగా మారిపోయింది. జమ్మూ కశ్మీ ర్ ప్రత్యేక హోదాను శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా, చాలామంది హెచ్చరించిన హింసాత్మక తిరుగుబాటును ప్రేరే పించకుండా తొలగించడంలో మోదీ ప్ర భుత్వం విజయం సాధించింది.ఐదు సం వత్సరాల తర్వాత కశ్మీర్ విలీనం పూర్తయింది. పర్యాటకుల రాక రికార్డులను బద్ద లు కొట్టిందనే చెప్పాలి. పెట్టుబడులు ప్రా రంభమయ్యాయి. కానీ, దీన్నంతా చూడలేని ఉగ్రవాదుల కళ్లు మండాయి. పహ ల్గాం హింసాకాండతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినంత పనైంది. 'కశ్మీర్ పర్యాట కంగా మళ్లీ ఎప్పటికి కోలుకోవడ మో కదా' అన్న భయాందోళనలను దూరం చేసే దిశగా సర్కారు పలు ప్రయత్నాలలో నిమగ్నమైంది.మరోవైపు 150కి పైగా జిల్లాల్లో ఒకప్పుడు చురుకుగా ఉన్నవా మపక్ష తీవ్రవాదం ఇప్పుడు కొన్నింటికి తగ్గిం ది. రోడ్లు, భద్రతాదళాల సమన్వయం లక్ష్యంగా చేసుకున్న అభివృద్ధి కార్యక్రమా లు దేశంలోని మావోయిస్టు తిరుగుబాటు వెన్నెముకను విరిచాయి. భారతదేశ అంతర్గత భద్రతా సిద్ధాంతానికి అవసరమైంది దృఢమైన బృహత్ సంకల్పం. ఈ ప్రభు త్వం దానిని అందించింది.2014కి ముందు భారతదేశం రియాక్టివ్‌గా చూడబడింది. బాధను గ్రహించగలదు కానీ 'స్పందించని శక్తి'గానే దేశాన్ని అంతర్జాతీయ సమాజం భావించింది. తర్వాత ఆసిద్ధాంతం ముగిసింది. దాని స్థానంలో 2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019 లో బాలకోట్ వైమానిక దాడులు, 2025 లో ఆపరేషన్ సిందూర్‌లు పై భావనను తుడిచేశాయి. పహల్గామ్ మారణకాండ తర్వాత పాకిస్థాన్ సరిహద్దు అంతటాలో తైన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న మిషన్ తన సత్తా ను చాటింది. భారతదేశం ఇప్పుడు స్పష్టమైన ఎరు పు గీతలతో పని చేస్తుంది. దాని ఉగ్రవాద వ్యతిరేక సిద్ధాంతం ముందస్తు శిక్షాత్మకమైంది. దాని సైనిక ఆధునీకరణ వేగంగా ఉంది.

ఆత్మ నిర్భర్ భారత్ కింద భారతదేశం తన రక్షణ– పారిశ్రామిక స్థావరాన్ని కూడా పునర్నిర్మిస్తోంది. ఆయుధ దిగుమతిదారు నుంచి రక్షణ ఎగుమతిదారు వర కు – ఈ పరివర్తన అలంకారికం కాదు, గణాంకపరంగా ముఖ్యమైందిగా చెప్పాలిమోదీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పు డు, ప్రపంచం భారతదేశాన్ని సందే హం గా చూసింది. ముఖ్యంగా పాశ్చాత్య ప్రభుత్వాలు, మీడియా ఆయనను ఒక విభజన వాదిగా, ఉదారవాదియేగాక అతి–జాతీయ వాదిగానూ చిత్రీకరించాయి. కానీ భారతదేశం సమస్యలు, సంక్షోభాల ముందు వంగి నిల్చోవడానికి నిరాకరించింది. ధైర్యంగా, శక్తివంతంగా ఎదురు నిలబడిం ది. పునర్నిర్వచితమైన వ్యూహాత్మక స్వ యంప్రతిపత్తిగా దీనిని అభివర్ణించాలి. అలీనతా సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా నిరూపిస్తున్నది.

## మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

**విజయవాడ – సూర్య వాస్తవం, జూన్ 24:** ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులు తున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో



ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే, అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు..

గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## వైసీపీకి కలిసి రాని కాలం

**గుంటూరు – సూర్య వాస్తవం, జూన్ 24:**

వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన ఫుటేజీలు ఆధారంగా కల్పబుల్



హోమీసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు.జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

## లడ్డూ కష్టాలకు ఫుల్‌స్టాప్...

**తిరుమల – సూర్య వాస్తవం, జూన్ 24:**

తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తులకు లడ్డూ కష్టాలు తొలగించేందుకు కియోస్క్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దర్శన టికెట్ లేదా ఆధార్ నెంబర్ ను కియోస్క్ మిషన్‌లో ఎంటర్ చేసి అక్కడ కనిపించే క్యూఆర్ కోడ్ పై పేమెంట్ చేస్తే రసీదు వస్తుంది. అది తీసుకెళ్లి కౌంటర్‌లో అందిస్తే లడ్డూలు పంపిణీ చేస్తారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుని భక్తుల సేవలు మరింత సులభతరం చేసే విధంగా టీటీడీ వినూత్న ఏర్పాట్లు చేసింది. తిరుమలలో లడ్డూ కౌంటర్ల వద్ద కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసింది. సాధారణంగా లడ్డూ ప్రసాదం కావాలంటే నేరుగా కౌంటర్ వద్దకు వెళ్లి ఆధార్ కార్డ్ లేదా దర్శన టికెట్లు చూపించి భక్తులు లడ్డూలు తీసుకునే వారు. అయితే, టీటీడీ నూతన విధానం తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా 5 కియోస్క్ మెషీన్లను లడ్డూ కౌంటర్ల దగ్గర ఏర్పాటు చేసింది.

ఈ మెషిన్‌లో భక్తులు తమ దర్శన టికెట్ టోకెన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వారికి క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని ఫోన్ లో స్కాన్ చేయడం ద్వారా పేమెంట్ చేయాలి. ఆ తర్వాత ఒక స్లిప్ వస్తుంది. దాన్ని కౌంటర్‌లో చూపిస్తే లడ్డూలు ఇస్తారు. దర్శన టికెట్ లేని భక్తులు సైతం లడ్డూలను పొందొచ్చు. అలాంటి భక్తులు తమ ఆధార్ నెంబర్‌ను కియోస్క్ మెషిన్‌లో నమోదు చేసి రెండు లడ్డూలను పొందొచ్చు. ఈ కొత్త సిస్టమ్‌ని టీటీడీ అందు



బాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ విధానం అన్న ప్రసాదంలో ఉంది. డోనర్లు 99వేల రూపా యల వరకు నేరుగా డొనేషన్ చేసుకునే విధంగా ఇలాంటి కియోస్క్ మిషన్లు పెట్టింది. తాజాగా తిరుమల లడ్డూ కౌంటర్లలో కూడా కియోస్క్ మిషన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులు మరింత సుల భతరంగా లడ్డూలు పొందే అవకాశం ఉందని టీటీడీ అంటోంది. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రస్తుతం 5 కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. భక్తులు వీటి ద్వారా లడ్డూలు పొందుతున్నారు. కొన్ని రోజుల పాటు దీన్ని పరిశీలన చేసి ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసే విధంగా టీటీడీ దృష్టి పెట్టింది. అన్నప్రసాదం కేంద్రంలో డొనేషన్లు సమర్పించడానికి, లడ్డూలు పొందడానికి కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసిన టీటీడీ త్వరలో గదులు పొందడానికి కూడా కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# ప్రైవేటు బడుల దోపిడీ

- ఇష్టానుసారంగా పెంచుతున్న స్కూల్ యాజమాన్యాలు
- మధ్యతరగతి కుటుంబాలకు భారమవుతున్న పిల్లల చదువులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు







**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు.ప్రైవేటు పాఠశాలలో సౌకర్యాలను బట్టి ఫీజులు ఉండాలనేది గతంలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గద ర్శకాల్లో ఉంది. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల జీతాలు కలిపి 90 శాతంగా లెక్క వేసి మిగిలిన 10 శాతం పాఠశాల లాభంగా నిర్ణయించి దానిని బట్టే ఫీజులు నిర్ణయించాల్సి ఉంది. ఆ లెక్కన చిన్న పాఠశాలకు ఎంత ఫీజు ఉండాలి? కార్పొరేట్ సంస్థలకు ఎంత ఉండాలనేది తెలుస్తుంది.తమ పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పించాలనే ఉద్దేశంతో అడ్మిషన్ల కోసం ప్రైవేట్ స్కూళ్లకు వెళుతున్న తల్లిదండ్రులు అక్కడి ఫీజులు చూసి, వాటిని కట్టడం తమ వల్ల కాదని నిరాశతో వెనుదిరిగి వస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ప్రభుత్వం ఎన్ని జీవోలు, నిబంధనలు రూపొందించినా తమ రూల్ తమదే అనేలా కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ప్రవర్తి స్తున్నాయి. అనంతపురం జిల్లాలో బీద, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఉన్నారు. వారి పిల్లలను ప్రభుత్వ బడులకు పంపలేక ఇటు ప్రైవేటు పాఠశాలలలో చదివించలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి కూడా ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పిస్తున్నారు.

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు :**

ఫీజుల అమలు ఎలా ఉందనే విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీల ద్వారా నియంత్రణ చేయాల్సి ఉంటుంది.ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ స్కూళ్లను నడిపిస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు .పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులను ఏడాదికేడాది పెంచుతూ పోతుండడం ఫీజుల పెంపుపై విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తుగా ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదు. ఇష్టముంటే చదవించండి లేదంటే వెళ్లిపోండన్న రీతిలో యాజమాన్యాలు వ్యవహరిస్తుండడం గమనార్హం. జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై అనంతపురం జిల్లా విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం.

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యథేచ్ఛగా ఫీజుల దందా కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా.. తమకేమీ పట్టనట్లుగా జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ప్రభుత్వం ఇటువంటి బడులు పై దృష్టి సారించి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# మదనపల్లెలో వడ్డీ రాకాసురులు

- లక్ష ఇచ్చి పది లక్షలు వడ్డీ వసూలు...
- అప్పు తీర్చేసినా ఖాళీ చెక్కులు కోర్టుకు వేసి వేధింపులకు గురిచేస్తున్న వైనం
- శారీరకంగా మానసికంగా వేధింపులు
- వ్యభిచారం చేసి అప్పు తీర్చు.. లేకుంటే చంపేస్తామని బెదిరింపులు
-అధికారులు న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం...




**మదనపల్లె - సూర్య వాస్తవం, జూన్ 24:** అవసరానికి లక్ష అప్పు తీసుకుంటే ఆ అప్పుకు రూ.పది లక్షలు వడ్డీ వసూలు చేశారని మదనపల్లె రెడ్డీస్ కాలనీ లో కాపురం ఉంటున్న కారు డ్రైవర్ నటరాజ భార్య గౌరీ ఆరోపించింది. మంగళవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ లో వడ్డీ వ్యాపారుల ఆగడాలపై మీడియాకు తన గోడును వెల్లబోసుకొని కన్నీటిపర్యంత మయ్యారు. తీసుకున్న అప్పుకు వడ్డీలు వంద రెట్లలో వసూలు చేసి, ఖాళీ చెక్కులు తీసుకుని కోర్టులో వేసి వడ్డీ కోసం మా రక్తం పీల్చేస్తున్నారని, వడ్డీ రాకాసురుల నుండి రక్షణ కల్పించమని పోలీస్ స్టేషన్ కి వెళితే మాకు పోలీసులు న్యాయం చేయలేదని కంటతడి పెట్టింది. ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు వచ్చి ఎక్కడ పడితే అక్కడ తాకి తమను లైంగికంగా వేధిస్తున్నా రని, వ్యభిచారం చేసి అప్పు తీర్చమని బాధిస్తున్నట్లు తెలిపింది. సోషల్ మీడియాలో తమ ఫోటోలు పెట్టి పరువు తీస్తున్నారు. న్యాయం చేయకపోతే చావు తప్ప వేరే మార్గం లేదని బాధితురాలు గౌరీ వాపోయింది.

# డిప్యూటీ మేయర్ వ్యాఖ్యలపై టీడీపీ నాయకుల ఆగ్రహం

- ఖబడ్దార్ కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి
- మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి, అర్హత రెండూ నీకు లేవు
- జగన్ స్వాతంత్ర పోరాటం చేసి జైలుకు వెళ్లలేదు
- భౌతిక దాడులకైనా వెనుకాడబోమన్న తెలుగు మహిళలు




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 24:** విద్యా, ఐటీశాఖ మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డిపై టీడీపీ నాయకులు తీవ్ర స్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాలోకేష్ గురించి మాటా డేస్థాయి, అర్హత రెండు నీకులేవంటూ చురక లంటి ంచారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పలు కార్పొరేషన్ల కార్పొరేషన్ల డైరెక్టర్లు, టిడిపి నాయకులు, తెలుగు మహిళలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత పోరుకు జనం రాకపోవడంతో కొందరు అమాయకులకు మాయ మాటలు చెప్పి తీసుకొ చ్చారన్నారు. ఈ సభలో కొగటం మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడటాన్ని వారు తప్పుబట్టారు. మంత్రి లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ చేస్తే వైసీపీ నాయకులు రోడ్ల మీద తిరగలేరన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని అందించే సూపర్ సిక్స్ పథకాలను ఎద్దేవా చేస్తున్నావంటే మిమ్మల్ని ఏమనాలన్నారు. జగన్ కు జైలుకు వెళ్లడం కొత్త కాదంటున్నారని ఆయనేం స్వతంత్ర సమరంలో పోరాటం చేసి జైలుకు వెళ్లలేదన్నారు. అనేక అవినీతి ఆరోపణల మీద జైలుకు వెళ్లాడని గుర్తు చేశారు. మరోసారి లోకేష్ గురించి కబడ్దార్ అంటూ హెచ్చరించారు. యువత పోరులో అసలు యువత ఎక్కడున్నారని ప్రశ్నించారు. జనం వారికి 11సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదని.. వారి భాషలో చేష్టలలో మార్పు రాలేదన్నారు. గతంలో మీరు వైనాట్ 175 అంటే వాష్ ఔట్ చేశారన్నారు. జగన్ పర్యటనకు మూడుకార్లకు అనుమతిస్తే మంది మార్బలంతో వెళ్లి సింగయ్యను చంపేశారన్నారు. ఇప్పుడు ఆకేసులో ఎక్కడ దొరుకుతానోనని అనారోగ్యం పేరుతో అజ్ఞాతంలోకి వెళ్లాడన్నారు. అనేక అక్రమాలకు పాల్పడి జగన్ జైలుకు వెళ్లాడని.. మీలాంటి వారు కూడా సంకెళ్లను పూలమాలగా భావిస్తామంటే జనం నవ్వుతారన్నారు. నారా లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీరు లేదని.. వాళ్ల మాటలు జనం నమ్మద్దన్నారు. ఇప్పటికే మీ పార్టీని బంగాళా ఖాతంలో కలిపేశారన్నారు. వైసీపీ నాయకులేదో అభివృద్ధి చేసినట్టు.. చెప్పుకుంటున్నారని మీరే అభివృద్ధి చేస్తే జనం ఎందుకు 11సీట్లు ఇచ్చారన్నారు.

సూపర్ సిక్స్ గురించి మాట్లాడే మీకు గతంలో మీ నవరత్నాలను–నవరంధ్రాలుగా భావించారని మీకు తెలియదా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లొచ్చిన మొగోడని అంట్నున్నారని.. జైలుకు వెళ్తే దొంగోడంటారని కామెంట్ చేశారు. బాలక్రిష్ణ ఇంట్లో జరిగిన విషయం గురించి మాట్లాడుతున్న మీరు బాబాయ్ ని సొంత ఇంట్లో గొడ్డల పోటు, తల్లి, చెల్లిని ఇంటి నుంచి పార్టీ నుంచి గెంటివేసిన దాని గురించి కూడా మాట్లాడాలన్నారు. మహిళా నేతలు మాట్లాడుతూ మంత్రి లోకేష్ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు జాగ్రత్తగా పెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చి జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ ను ఇంటికి పంపింది ప్రజలు మర్చిపోలేదన్నారు. మీరు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టిపోతే లోకేష్ చెల్లించారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి మీ కళ్లకు కనిపించడం లేదా అని నిలదీశారు. మరోసారి లోకేష్ గురించి మాట్లాడితే నీకు తెలుగు మహిళలు దేహశుద్ధి చేసేందుకు కూడా వెనుకాడరని కొగటంకి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగు నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నాయకులు వాల్మీకి ఫణీంద్ర, నూర్, వెంగమ నాయుడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సీడీపీఓలు పని తీరు మార్చుకోవాలి

## - ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 24:** జిల్లాలో పని చేస్తున్న సీడీపీఓలు తమ పనితీరు మెరుగుపరచుకొని విధి నిర్వహణలో అంకితభావం, చిత్తశుద్ధితో పని చేసి కేటాయించిన లక్ష్య సాధనలో ముందు వరుసలో ఉండేందుకు ప్రయత్నించాలని ఐసీడీఎస్ పీడీ నాగమణి ఆదేశించారు. అనంతపురంలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాల యంలోని తన ఛాంబర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె సీడీపీఓలనుద్దేశించి మాట్లాడారు. మాతా, శిశు సంరక్షణకు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. ఐసీడీఎస్ లక్ష్య సాధనలో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములై మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. కొందరు సీడీపీఓల పని తీరుపై కొంతకాలంగా అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయని, ఇప్పటికైనా అటువంటి వారు మారకపోతే ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో తిష్టవేసుకు కూర్చుంటే కుదరదని, క్షేత్రస్థాయికి వెళ్లి కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా చొరవ తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లి గుర్తించాలని సూచించారు. ఆరేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని సూచించారు. డైరెక్టరేట్ కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు ప్రతి నెలా 10న పీడీ కార్యాలయంలో సీడీపీఓల సమావేశం ఏర్పాటు చేసి, ఏ నెలకా నెల ప్రగతిపై సమీక్షిస్తామని ప్రకటించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, ఈఓ ఖాజీ రఫీమున్నీసా, సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు

## - తహశీల్దారుకు బసినికొండ వాసుల విజ్ఞప్తి




**మదనపల్లి –సూర్య వాస్తవం, జూన్ 24:** పురాతన శివాలయాన్ని పునర్నిర్మిస్తుంటే కొందరు ఉద్దేశ్యపూర్వకంగానే అడ్డంకులు సృష్టిస్తు న్నారని మదనపల్లె తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డికి బసినికొండ వాసులు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసినికొండ కస్పా, నిమ్మనపల్లె రోడ్డులో 100 ఏళ్లగా పూజలు అందుకొంటున్న పురాతన శివాలయంలో గ్రామస్తులంతా ఆలయం పునర్ని ర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అయితే గుడికి ఉత్తరం వైపు జాగా కొనుగోలు చేసిన వారు కాలువ మీద, ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్నారని అధికారులకు కోర్టు ద్వారా నోటీసులు పంపించి ఇబ్బంది పెడుతున్నా రన్నారు. గతంలో ప్రభుత్వ స్థలంలోనే రోడ్డుకి ఇబ్బంది లేకుండా నిర్మించకుంటు న్నామన్నారు. సదరు వ్యక్తి ఆలయం స్థలం, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తు న్నాడని ఆరోపించారు. ఆలయం నిర్మాణంతో ఆలయ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఎవ్వరికి ఇబ్బందులు లేవన్నారు.ఇక్కడి ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని ఆలయాన్ని నిర్మాణానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు.దీనిపై తహసీల్దార్ స్పందించి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగులమ్మ, రాధమ్మ, శ్యామలమ్మ, సుధ, గణేష్, హర్ష, వెంకటరమణ, శ్రీనివాసులు, కృష్ణప్ప,చెంగప్ప, అశోక్రీకాంత్, ఆంజనే యులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో క్రీడా భారతి జాతీయ కార్యదర్శి పర్యటన


**మదనపల్లి –సూర్య వాస్తవం, జూన్ 24:**

అన్నమయ్య జిల్లా మదనపల్లె రెడ్డీస్ కాలనీ లోని ఎస్వ్యావీ స్పోర్ట్స్ అరేనాలో అన్నమయ్య జిల్లా క్రీడా భారతి సమావేశానికి జాతీయ క్రీడా భారతి సహా కార్యదర్శి మధు మేఘనాథ్ (కలకత్తా) ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మధు మేఘనాథ్ పలు సూచనలు తెలియ జేశారు. ముఖ్యంగా క్రీడా భారతి ముఖ్య ఉద్దేశం ఆటలు ఆడాలి, ఆనందంగా ఉండాలి,ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కేంద్ర కమిటీలు ఏర్పాటుచేయాలని,క్రీడాకారులను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. అసోసి యేషన్‌లతో మమేకమై ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా భారతి రాష్ట్ర కార్యదర్శి ధనంజేయ రెడ్డి, సహ కార్యదర్శి సురేంద్ర, అన్నమయ్య జిల్లా క్రీడా భారతి అధ్యక్ష కార్యదర్శి లు దిలీప్, నరేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ విజయ కుమార్, విష్ణు చైతన్య , జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మురళీధర్, మదనపల్లె కేంద్ర కార్యదర్శి బాలాజీ, షూటింగ్ బాల్ గోల్డ్ మెడలిస్ట్ యూసఫ్, బ్యాడ్మింటన్ కోచ్ మహేంద్ర, వ్యాయామ ఉపాద్యాయులు రాజు , బాలాజీ, చలపతి రెడ్డి, మణి, గురులు పాల్గొన్నారు.



# చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ..

## - అనంతపురం జిల్లాలో సిగ్నల్ కట్ చేసి బంగారం చోరీ!



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 24:** ముంబై నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైలు ఈ తెల్లవారుజామున భారీ దోపిడీకి గురైంది. అనంతపురం జిల్లా పరిధిలోని తాడిపత్రి పట్టణా నికి సమీపంలో ఉన్న కోమలి రైల్వే స్టేషన్ దాటిన తర్వాత దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు.పథకం ప్రకారం దుండగులు రైల్వే సిగ్నల్ వ్యవస్థకు చెందిన కేబుల్‌ను కత్తిరించారు. దీంతో సిగ్నల్ అందక రైలు మార్గమధ్యంలోనే నిలిచిపోయింది.రైలు ఆగిన వెంటనే కొందరు దుండగులు రైలు బోగీల్లోకి ప్రవేశించి ప్రయాణికులను బెదిరించి వారి వద్దనున్న నగదు, బంగారు ఆభరణాలు దోచుకున్నారు. తెల్లవారుజామున జరిగిన ఈ హఠాత్ పరిణామంతో ప్రయా ణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దోపిడీ అనంతరం దుండగులు టీ చీకటిలో పరారయ్యారు. ఈ దోపిడీ ఘటన అనంతరం బాధిత ప్రయాణికులు రేణిగుంట రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఉచిత కుట్టు మిషన్ల శిక్షణా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తాడిపత్రి - సూర్యవాస్తవం, జూన్ 24:** తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి పట్టణంలోని సంజీవ్ నగర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 250 మంది మహిళలకు అందించే ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంభంధిత బీసీ సంక్షేమ శాఖ అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలి

**- డి.రాజా సాహెబ్**



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 24:** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. మంగళవారం కొండగేరి సిపిఐ శాఖ మహాసభ శాఖ కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు ఎంకే సుంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.రాజా సాహెబ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేసుకునేందుకు 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలలో తక్షణమే 20 వేల రూపాయలు జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, కారుమంచి, పెద్ద ఈరన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దు మండల అధ్యక్షుడు ఉపేంద్ర చారి నాయకులు ఎం.కే. రామచంద్ర, పులికొండ తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి సబ్ జైలు సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



**రాయచోటి - సూర్యవాస్తవం, జూన్ 24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు డాక్టర్ సి. యామిని సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవధికారి సంస్థ సెక్రటరీ - కం - సీనియర్ సివిల్ జడ్జి,ఎస్.బాబా ఫక్రుద్దీన్ మంగళవారం రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేసి రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో రాయచోటి సబ్‌జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**- అక్రమ రవాణాదారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తేలా మార్క్**



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, జూన్ 24:** అక్రమ రవాణాదారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తేలా అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోలీస్ మార్క్‌ను మంగళవారం నాడు సాయంత్రం చూపించారు. జిల్లా ఎస్పీ పి . జగదీష్ ఆదేశాలతో జిల్లాలోని డీఎస్పీల నుంచి హెూంగార్డు వరకూ అందరూ సాయంత్రం అన్ని ప్రాంతాల్లోనూ ఏక కాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో మీపై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు.

## డబులింజన్ సర్కార్

# దూసుకు పోవడం లేదు చతికిల పడింది

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి - సూర్య వాస్తవం, జూన్ 24:** రాష్ట్రంలో డబులింజన్ సర్కార్ దూసుకు పోతున్న దని టిడిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదం, విడ్డూరం, అతిశయోక్తి అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకు పోతున్నదని, అభివృద్ధిలో చతికిల పడిందని, అంకె వేసిందని ఎద్దేవా చేశారు. 2023 - 24 లో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన గ్రాంట్ రూ.34,698 కోట్లు కాగా 2024 - 25 లో రూ.20,135 కోట్లు మాత్రమే వచ్చింది. అనగా రూ.14,563 కోట్లు తగ్గింది. సంజీవినీ లాంటి ప్రత్యేక హెూదా రాలేదు రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ రాలేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం కాలేదు. దుగరాజపట్నం ఓడ రేవు నిర్మాణం కాలేదు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వలేదు. అప్పు తెచ్చుకోమని చెబుతోంది. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నత్త నడకన సాగుతోంది. 9, 10 షెడ్యూల్ల లోని సంస్థలు రాష్ట్రానికి రాలేదు. విశాఖ, విజయవాడ మెట్రో రైల్లు రాలేదు. 2023 - 24 కంటే 2024 - 25 లో మూలధన వ్యయం రూ.4,413 కోట్లు తగ్గింది. ఒక్క ఏడాదిలోనే రూ.1,58,604 కోట్ల అప్పు చేసింది. ఇది ఆల్ టైమ్ రికార్డు. జీఎస్టీ వసూళ్లు అన్ని రాష్ట్రాల్లో పెరుగుతూ వుంటే మన రాష్ట్రంలో తగ్గుతూ వున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. రియల్ ఎస్టేట్ భారీగా పతనమైంది. విద్యుత్ చార్జీలు దూసుకు పోతున్నాయ్. సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,480 కోట్ల అదనపు భారం మోపింది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో డబులింజన్ కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకు పోతోంది, అభివృద్ధిలో చతికిల పడిందని తులసి రెడ్డి అన్నారు.

**పవన్ వ్యాఖ్యలు అనుచితం :** విజయోత్సవ సభ లో తొక్కి నార తీస్తాం లాంటి వ్యాఖ్యాలు పవన్ కళ్యాణ్ మాట్లాడడం అనుచితం. తమాషాగా వుందా కొడకల్లారా.. ప్యాకేజీ గీకేజి అంటే చెప్పు చూపిస్తూ పల్లు రాలగొడతా.. అరేయ్ వెదవళ్ళారా.. చవటల్లారా.. ఒంటి చేత్తో వచ్చి మెడ పిసికి తొక్కి చంపేస్తా.. లాంటి మాటలు గతంలో కూడా పవన్ మాట్లాడారు. కొడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది పవన్ మాటల తీరు. ఇకనైనా పవన్ తన మాట తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోంది.

# పేదల సర్వే నంబర్లు మారుస్తున్న రెవెన్యూ అధికారులు



**తిరుపతి జిల్లా, పెళ్లకూరు - సూర్యవాస్తవం, జూన్ 24:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం నెలబల్లి రెవెన్యూ పంచాయతీలో అక్కగారిపేట గ్రామంలోని సర్వే నంబరు: 454-1 నుండి 454-18 వరకు భూస్వాములు ఉన్నారు. ఇవి పూర్తిగా అసైన్మెంట్ భూములుగా సుమారు 10 ఎకరాలు 11 సెంట్లు విస్తీర్ణంలో ఉన్నాయి. ఈ భూమిని 1984లో ప్రభుత్వం నిరుపేద ఎస్సీ, మాల కులానికి చెందిన వారికి కేటాయించింది. ఈ భూభాగంలో సర్వే నంబరు: 454-2లో బోడతొట్టి శ్రీనివాసులు గారు (వెంకటరత్నం కుమారుడు) భూస్వామిగా 10(1)లో, ఫైర్ అడంగల్‌లో, విస్తీర్ణం 0.82 సెంట్లుగా ఉంది. కానీ భూస్వామి వెబ్‌ల్యాండ్‌లో విస్తీర్ణం 0.02 సెంట్లుగా మాత్రమే ఉండటంతో జాతీయ రహదారి 71 విస్తీర్ణంలో భాగంగా ఆయన భూమి పోయింది. దీంతో పరిహారం మంజూరు చేయబడింది. పరిహారం అందుకున్న తర్వాత, ఇంకా తన పొలం ఎంత మిగిలి ఉందో సర్వే చేసి తెలియజేయమని మండల అధికారులకు అర్జీ సమర్పించారు. కానీ అధికారులు అదే సర్వే నంబరు: 454లో ఉన్న మిగతా 18 మంది రైతులను సంప్రదించకుండా, రీ-సర్వే పేరిట సర్వే చేసి, అసలు భూస్వాములకు సంబంధించిన అన్ని సర్వే నంబర్లను పూర్తిగా మార్చేశారు. మండల రెవెన్యూ అధికారులు అత్యవసరంగా నివేదికను సిద్ధం చేశారు. అందులో తమ భూములను ఇతరుల పేర్లతో జతచేశారు. ఈ సర్వే నంబరులో ఉన్న అసలైన భూస్వామి వెబ్‌ల్యాండ్‌లో ఖాతా నంబరుతో పాటు ఆధార్, ఫోన్ నంబరు అనుసంధానం చేసి, గతంలో రైతు భరోసా పొందుతుండగా, ఇప్పుడు వెబ్‌ల్యాండ్ నుండి ఆధార్, ఫోన్ నంబరును తొలగించారు. సర్వే నంబరు 454 యొక్క ఫీల్డ్ మెజర్‌మెంట్ పుస్తకాన్ని ఆన్‌లైన్ నుండి తొలగించారు. ఇది నిషేధిత భూమిగా గుర్తించబడినప్పటికీ, ఇతరులకు సర్వే నంబర్లను మార్చి ధారాధారకంగా ఇవ్వాలనే ఉద్దేశంతో మిగతా రైతులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు మోసం చేయాలని చూస్తున్నారు. ఈ భూమి సర్వే నంబరులో సబ్ డివిజన్ పేరుతో ఉన్న 18 మంది రైతులకు పూర్తిగా నష్టం వాటిల్లిందని, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీ-సర్వే నంబర్లను రద్దు చేయకపోతే, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన రైతులు తమ భూమి కొత్త సర్వే నంబర్లతో మారడంతో భవిష్యత్తులో లబ్ధి కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఒక్క రైతు కూడా రీ-సర్వే చేయమని అడగకపోయినా, రెవెన్యూ అధికారులు ఇలా వ్యవహరించడం ఏమిటని, ఈ సబ్ డివిజన్ ఎందుకు చేశారు..? ఎవరు చేయమన్నారు? అని మండిపడుతున్నారు. తమ భూములను ఇతరుల పేర్లకు బదలాయించేందుకు రెవెన్యూ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ చర్యలు ఎందుకు చేస్తున్నారని, ఎవరి కోసమని స్పష్టంగా అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడుతామని రైతులు మీడియా ద్వారా తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రమాదాల గుట్టు రట్టు చేసిన సీఐటీయూ

**- ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమను ప్రభుత్వ బాధ్యతలోనికి తీసుకోవాలని డిమాండ్**



**తిరుపతి జిల్లా, పెళ్లకూరు - సూర్యవాస్తవం, జూన్ 24:** పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామంలోని ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న వరుస ప్రమాదాలపై ప్రభుత్వ స్పందన లేదంటూ సీఐటీయూ మండిపడింది. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన వారు పరిశ్రమను ప్రభుత్వపరం చేయాలని, స్థానికులకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. ఇటీవలి బాయిలర్ ప్రమాదంలో ఝార?ండ్‌కు చెందిన దూలారీ యాదవ్ (47) శరీరం 80 శాతం కాలిపోగా, పాట్నాకు చెందిన నిఖిలేష్ కుమార్ 30 శాతం గాయాలతో చెన్నైకి తరలించారు. గతంలో కూడా బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిషా ప్రాంతాలకు చెందిన ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదయ్యాయి. పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, పంటలు నాశనమవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలో భద్రతా చర్యలు పాటించకపోవడం, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకపోవడంపై సీఐటీయూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు మార్లు పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించినా స్పందన లేదని, వెంటనే పరిశ్రమను సీజ్ చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మునిరాజా, మండల నాయకులు శివకవి, ముకుందా, ముత్యాలయ్య, అబ్దుల్లా, సుబ్బారావు పాల్గొన్నారు.

# బహుజనులపై దాడులను ఖండించండి

**- బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి**





**తాడపత్రి - సూర్యవాస్తవం, జూన్ 24:** విజయవాడలో బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి విజయవాడ పర్యటనలో విజయవాడ శ్రీ కనక దుర్గ భవాని సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దర్శించుకుని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని కోరుతూ అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రముఖ న్యాయవాది అంజన్‌రెడ్డితో ఆత్మీయ కలయికతో సమస్యలపై చర్చించుకున్నామని తెలిపారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై విపరీతమైన దాడులు చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి నివారించాలని, రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రవాణా శాఖ మంత్రి జిల్లాకు రాక

**- మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సమాచారం**



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 24:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ నెల 24 న మంగళవారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసానికి చేరుకుంటారని మంత్రి మండిపల్లి కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి 25, 26 రెండు రోజుల పాటు రాయచోటి నియోజకవర్గం లోని పలు మండలాలలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఒక ప్రకటనలు తెలిపారు. కావున నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అంశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## గుంతకల్ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్‌గా మద్దికేర ప్రతాప్



**పామిడి - సూర్య వాస్తవం, జూన్ 24:** తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి మాజీ ముఖ్యమ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు నన్ను మద్ధికేర ప్రతాప్ గుంతకల్లు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా పట్టణ అధ్యక్షుడుగా నియమించి నందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలుపు కుంటున్నాను. నా పదవికి బాధ్యతతో పని చేస్తానని, అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఎత్తిచూపుతామని తెలియజేస్తూ, అలాగే నాకు ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డికి, నియోజకవర్గ నాయకులు మంజునాథ్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## సమస్యాత్మక ప్రాంతాల్లో కూంబింగ్



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 24:** సిద్ధవటం రేంజ్‌లోని గొల్లపల్లి సెక్షన్‌లో సమస్యాత్మక ప్రదేశాలలో కూంబింగ్ నిర్వహించినట్లు సిద్ధపటం రేంజర్ బి.కళావతి తెలిపారు. సిద్దవటంలోని స్థానిక అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ సిద్దవటం రేంజ్‌లోని సిద్ధవటం, రోల్లబోడు, గొల్లపల్లి బీట్లలో సమస్యాత్మక ప్రదేశాలలో ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూంబింగ్ నిర్వహించామన్నారు. అటవీ సమీప గ్రామ ప్రజలకు ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అటవీ శాఖ సిబ్బందికి తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే ఓబులేసు, ఎఫ్.బీ.ఓ మధు, ఎఫ్.బీ.ఓ ఆది విశ్వనాథ్, ఎఫ్.బీ.ఓ పెంచల్‌రెడ్డి అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ స్టోర్స్ అసోసియేషన్ ఆఫ్ అధ్యక్షుడిగా కోనంకి రవితేజ



**తాడపత్రి - సూర్యవాస్తవం, జూన్ 24:** అనంతపురం జిల్లా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( జస్సాప్ ) మహాసభను అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిధి గృహంలో నేడు నిర్వహించడం జరిగింది. ఈ సభలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడుగా కోనంకి రవితేజ(ఏ.బి.పి స్టాఫ్ రిపోర్టర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ జిల్లా ఇంచార్జ్ మోహన్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం, సత్యసాయి జిల్లాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన పామిడి వీరా



**పామిడి - సూర్య వాస్తవం, జూన్ 24:** వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున అనంతపురం జిల్లా మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజనేయులు (వీరా) పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 24:** జిల్లాలో ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 526 ఎస్డబ్ల్యూపిసి షెడ్లు ఉండగా, అందులో 522 షెడ్లు పని చేస్తుండగా, మిగిలిన 4 షెడ్లు పని చేయడం లేదని, వాటిని కూడా పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లు లేని గ్రామ పంచాయతీలలో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు, గ్రీన్ గార్డ్స్ కి పేమెంట్ పూర్తిగా చెల్లించాలన్నారు. మొత్తం ఎస్డబ్ల్యూపిసి షెడ్లలో ఇంకా 72 చోట్ల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, 10 చోట్ల వాటర్ కనెక్షన్లు అందించడం, రోడ్డు కనెక్టివిటీ 8 చోట్ల పెండింగ్ ఉందని, వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని ఆదేశించారు. ఆయా షెడ్లలో గార్బేజ్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు, వర్మీ బెడ్డింగ్, వర్మీ ప్రొడక్షన్ పెండింగ్, వర్మీ అమ్మకాల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హెూల్డ్ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని, మండల, పట్టణ ప్రాంతాల్లో సిటిజన్ ఈకేవైసి, ఎన్పీసిఐ స్టాటస్ లకు సంబంధించిన పెండింగ్ వేగవంతంగా చేపట్టాలన్నారు. ఇనాక్టివ్ లబ్ధిదారులకు సంబంధించి స్కూల్ చిల్డ్రన్ - మదర్ ఎన్పీసిఐ రిపోర్ట్ పెండింగ్ ఉండరాదని, తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ ఈకేవైసీ పెండింగ్, తల్లి తొలగింపు, పిల్లల తొలగింపు ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ నమోదయ్యేలా పురోగతి తీసుకురావాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## వరిలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటించాలి

**- 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్ పంపిణీ**

**- బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ**



**సిద్ధవటం - సూర్యవాస్తవం, జూన్ 24:** వరి పంటలో రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటించాలని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ సూచించారు. సిద్ధవటం మండలం సిద్దవట్టం రైతు సేవా కేంద్రం పరిధిలోని వెలుగుపల్లి , జంగాలపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు 80 శాతం సబ్సిడీ తో కిసాన్ డ్రోన్ పంపిణీ చేయడం జరుగుతుందని వాటి ప్రయోజనాలను వివరించడం జరిగిందన్నారు. లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు. జింక్ సల్ఫేట్, జిప్సం 50 శాతం సబ్సిడీ తో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే జంగాలపల్లిలో ప్రధాన పంట అయిన వరిలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. వరి నారు నాటుటకు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలన్నారు. రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుందన్నారు. అలాగే కాలి బాటలు, నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు బివి శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలి


**- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి**

**- బీసీవై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి**



**రాయదుర్గం - సూర్యవాస్తవం, జూన్ 24:** తక్షణమే పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి కు రాయదుర్గం బీసీవై అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి కోరారు. రాయదుర్గం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రాయదుర్గం ప్రజలు రైతులు విద్యార్థులు పలుచోట్ల పబ్లిక్ టాయిలెట్ లేక ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దివాకర్ రెడ్డికి గౌరీ ప్రతాపరెడ్డి ఆయన చాంబర్లో తెలిపారు. ఈ సందర్భంగా బిసివై నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని కనేకల్ రోడ్డు ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ప్రతినిత్యం వందల వేల సంఖ్యలో హై స్కూల్ గ్రౌండ్ కి ఉపాధ్యాయులు, పెన్షనర్లు, విద్యార్థులు, క్రీడాకారులు, వాకింగ్ కోసం, తదితర కార్యక్రమాలకు ప్రతినిత్యం హై స్కూల్ గ్రౌండ్‌లో వందల సంఖ్యలో వస్తున్నారని, అయితే అక్కడ పబ్లిక్ టాయిలెట్ లేనంతవలన ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు చాలా ఇబ్బంది పడుతున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రతి గురువారం మార్కెట్ సంతను వైఎస్ఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేస్తున్నారని, అయితే అక్కడ వ్యాపారస్తులకు రైతన్నలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణంలోని పలు సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన కమిషనర్ దివాకర్ రెడ్డి కాలేజ్ మైదానంలో, కూరగాయల మార్కెట్ సంత ఏర్పాటు చేసిన బళ్లారి రోడ్డులో పలు ప్రాంతాలలో టాయిలెట్లను, సులభ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేస్తామని కమిషనర్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ కు, ప్రజలు తరపున బీసీవై రాయదుర్గం ఇంచార్జ్ ప్రతాపరెడ్డి కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్సిడీలో వ్యవసాయ యంత్రాలు



**రాప్తాడు - సూర్యవాస్తవం, జూన్ 24:** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే వ్యవసాయ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య తెలియజేశారు. రాప్తాడు మండల పరిధిలోని గొల్లపల్లి ఎం.చెర్లోపల్లి రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏవో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ సంబంధించి ఈ కేవైసీ పెండింగ్ ఉన్నవాళ్ళు వెంటనే చేయించుకోవాలి అని అన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు అందించే వ్యవసాయ యంత్రాలను స్ప్రేయర్లు పట్టలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఏ విధమైన సాంకేతిక సలహాలు అవసరమైనా వ్యవసాయ అధికారులు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. అంతేకాకుండా ఖరీఫ్ కాలంలో సాగు చేసేటటువంటి వేరుశనగ కంది పంటల సాగు సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సుజిత, రంజిత, రాణి, విఎఎ గౌస్ బాష, ఎంపీఈఓ గంగరాజు, రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా



**గుత్తి - సూర్యవాస్తవం, జూన్ 24:** గుత్తి పట్టణంలో - పారిశుధ్య పనులపై ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను తనికీ చేసిన మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ తనిఖీలలో మునిసిపల్ వర్కర్ల ద్వారా మాస్ గ్యాంగ్ ప్రక్రియల ద్వారా డ్రైనేజీలను పరిశు భ్రం చేయించడం, డ్రైనేజీ చుట్టూ వున్న ముళ్ళ కంపలను తీయించడం, పెద్ద కాలువలలో జె.సి.బిల ద్వారా మురుగునీరు పారుటకు అంతరాయంగా ఉన్న రాళ్ళు, రప్పలు, చెత్తను తొలగించు పనులను పర్యవేక్షణ చేశారు. వార్డులో చెత్తను మునిసిపల్ వాహనానికి అందించి చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారివేయకుండా మునిసిపల్ సిబ్బందికి పట్టణ ప్రజల చెత్తను అంద జేయాలని, సచివాలయ సెక్రెటరీల ద్వారా అవగాహన చర్యలు చేపట్టాలని శానిటేషన్ అధికారులకు సూచించా రూ.125 మైక్రాన్ సామర్థ్యము లోపల గల ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించుటకు శానిటేషన్ సెక్రెటరీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్‌భాషా, శానిటేషన్ సెక్రెటరీలు, మున్సిపల్ సిబ్బంది, వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ‘కన్నప్ప’ బుకింగ్స్ ప్రారంభం



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ ‘కన్నప్ప’ సినిమా ఈనెల 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా టికెట్ అమ్మకాలు ప్రారంభించారు. సోమవారం నుంచి ఉత్తర అమెరికాలో, 25 నుంచి భారతదేశం అంతటా టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 5,400 స్క్రీన్లలో భారీఎత్తున విడుదల కానుంది. మనదేశంలో ఈ మూవీని 4,300కు పైగా స్క్రీన్లలో రిలీజ్ చేయబోతోన్నారు. ప్రతి ప్రీమియం-ఫార్మాట్ ఆడిటోరియం (ఐమ్యాక్స్ స్క్రీన్, 4 డిఎక్స్‌తో సహా)లో బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక ఓవర్సీస్‌లో 1,100పైగా స్క్రీన్లు, 200లకు పైగా యూస్ ప్రీమియర్లను ప్లాన్ చేశారు.

## బన్నీ - అట్లీ లేటెస్ట్ అప్‌డేట్..

# మూడు నెలలు ముంబైలోనే షూటింగ్

బన్నీ - అట్లీ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్క నున్న సంగతి తెలిసిందే. భారీ ప్రాజెక్ట్‌గా సన్ పిక్చర్స్ నిర్మించనున్న ఈ సినిమా గురించ తరచూ ఏదో ఒక వార్త వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సెట్స్‌కి వెళ్లడమే తరువాయి. తొలి షెడ్యూల్‌ను ముంబయిలో చిత్రీకరించనున్నారట. మూడు నెలలపాటు అక్కడే షూటింగ్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ షెడ్యూల్‌లో యాక్షన్ పార్ట్ చిత్రీకరించనున్నారట. ఈ షెడ్యూల్ తర్వాత వీఎఫ్ఎక్స్ పనులను ప్రారంభించనున్నారని టాక్. ఆ తర్వాత టీమ్ అమెరికా వెళ్లనుందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ




ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె కథానాయికగా ఎంపికైంది. పునర్జన్మల కథాంశంతో ముడిపడిన సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఈ సినిమా తెరకెక్కనుందని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా కోసం టీమ్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది.

## లవ్ గురించి

# త్రిష ఆసక్తికర పోస్టు



ప్రముఖ నటి త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ఓ స్టార్ హీరోతో ఆమె ప్రేమలో ఉన్నారంటూ కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ ఊహాగానాలకు కారణం ఇటీవల త్రిష సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్, దానికి ఆమె తల్లి స్పందించిన తీరు, ఇతర పరిణామాలతో త్రిష వ్యక్తిగత జీవితంపై మరోసారి ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇటీవల ఓ ప్రముఖ నటుడి పుట్టినరోజు సందర్భంగా త్రిష ఆయనతో కలిసి దిగిన ఫోటోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అదే ఫోటోను త్రిష తల్లి కూడా షేర్ చేస్తూ, దానికి హార్ట్ ఎమోజీని జోడించారు. ఈ రెండు పోస్టులు చూసిన నెటిజన్లు, వీరిద్దరి మధ్య ఏదో ప్రత్యేక బంధం ఉందంటూ కథనాలు అల్లేశారు. కొందరు అభిమానులు ఇది కేవలం స్నేహం మాత్రమేనని అంటున్నా, మరికొందరు మాత్రం ప్రేమ వ్యవహారమేనని వాదిస్తున్నారు. ఈ పుకార్లపై త్రిష నేరుగా స్పందించనప్పటికీ, తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో ప్రేమకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. “పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక పెడుతుంది” అన్న అర్థం వచ్చేలా ఉన్న ఆ పోస్ట్, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారానికి మరింత ఊపుతెచ్చింది. ఇది ఆ రూమర్లను ఉద్దేశించి పెట్టిందేనా, లేక యాదృచ్ఛికమా అనే దానిపై స్పష్టత లేదు.

త్రిష పెళ్లి గురించి గతంలో కూడా అనేకసార్లు వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ప్రతీసారి వాటిని సున్నితంగా ఖండిస్తూ వచ్చారు. తన దృష్టంతా సినిమాలపైనే ఉందని, ఒకవేళ వివాహ బంధంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకుంటే ఆ విషయాన్ని కచ్చితంగా అధికారికంగా ప్రకటిస్తానని గతంలో ఓ సందర్భంలో త్రిష స్పష్టం చేశారు.
కెరీర్ విషయానికొస్తే, చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలు దాటినా త్రిష ఇప్పటికీ కథానాయికగా తన సత్తా చాటుతున్నారు. ఈ ఏడాది (2025) ఇప్పటికే ‘ఐడెంటిటీ’, ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’, ‘విదాముయార్చి’ (తెలుగులో ‘పట్టుదల’ అనే అర్థంతో ప్రచారంలో ఉంది), ‘థగ్‌లైఫ్’ వంటి చిత్రాలతో ఆమె ప్రేక్షకులను పలకరించారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో ‘విశ్వంభర’, తమిళ నటుడు సూర్య సరసన ‘కరుప్పు’ చిత్రాల్లో కూడా త్రిష నటిస్తున్నారు. వరుస సినిమాలతో బిజీగా ఉన్న త్రిష, ఈ తాజా రూమర్లపై ఎలా స్పందిస్తారో చూడాలి.






# లీడ్స్ టెస్టులో టీమిండియా చరిత్ర..

- 93 ఏళ్ల టెస్ట్ క్రికెట్‌లో అరుదైన ఘనత!
- ఒకే టెస్ట్ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు నమోదు
- భారత్ 93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి
- టెస్ట్ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన ఆరో జట్టుగా భారత్
- విదేశీ గడ్డపై ఈ రికార్డు అందుకున్న రెండో జట్టు టీమిండియా

ఇంగ్లండ్‌తో జరుగుతున్న లీడ్స్ టెస్టులో భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తమ 93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ ప్రస్థానంలో (1932లో తొలి టెస్ట్ ఆడింది) ఒకే టెస్ట్ మ్యాచ్‌లో ఏకంగా ఐదు సెంచరీలు నమోదు చేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్ భారత బ్యాటర్లకు పరుగుల పండుగలా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (159 బంతుల్లో 101 పరుగులు, 16 ఫోర్లు), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (227 బంతుల్లో 147 పరుగులు, 19 ఫోర్లు, ఒక సిక్స్), రిషబ్ పంత్ (178 బంతుల్లో 134 పరుగులు, 12 ఫోర్లు, ఆరు సిక్సర్లు) శతకాలతో కదం తొక్కారు. వీరి అద్భుత బ్యాటింగ్‌తో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగుల భారీ స్కోరు సాధించింది.

అనంతరం ఇంగ్లండ్ కూడా దీటుగా బదులివ్వడంతో భారత్‌కు కేవలం ఆరు పరుగుల స్వల్ప ఆధిక్యం మాత్రమే లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో అర్ధసెంచరీ చేజార్చుకున్న కేఎల్ రాహుల్, రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత శతకం (137)తో ఆ లోటును భర్తీ చేసుకున్నాడు. మరోవైపు రిషభ్ పంత్ కూడా మరో సెంచరీ (140 బంతుల్లో 118 పరుగులు, 15 ఫోర్లు, మూడు సిక్సర్లు) సాధించి, ఒకే టెస్టులో రెండు శతకాలు బాదిన తొలి భారత వికెట్ కీపర్ బ్యాటర్‌గా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి పంత్ కీలకమైన 195 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్‌ను పటిష్ఠం చేశాడు.

టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక జట్టు ఒకే మ్యాచ్‌లో ఐదు సెంచరీలు చేయడం ఇది కేవలం ఆరోసారి మాత్రమే. కాగా, విదేశీ గడ్డపై ఈ ఘనత సాధించిన రెండో జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకుముందు 1955లో కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా ఈ ఫీట్ సాధించింది. ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్లు కోలిన్ మెక్‌డొనాల్డ్ (127), నీల్ హార్వే (204), కీత్ మిల్లర్ (109), రాన్ ఆర్చర్ (128), రిచీ బెనాడ్ (121) ఒకే ఇన్నింగ్స్‌లో ఐదు సెంచరీలు సాధించారు. దాంతో ఆసీస్ 758/8 వద్ద డిక్లేర్డ్ చేసింది.

ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ తేడాతో గెలుపొందింది. కాగా, భారత్, ఇంగ్లాండ్ మ్యాచ్ విషయానికొస్తే, 371 పరుగుల లక్ష్య ఛేదనలో ఆతిథ్య జట్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 21 పరుగులు చేసింది. విజయానికి ఇంకా 350 పరుగులు చేయాల్సి ఉంది. గిల్ సేన గెల వాలంటే పది వికెట్లు పడగొట్టాలి. దీంతో చివరి రోజు ఆటపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ముంబయికి పృథ్వీ షా టాటా



టీమిండియా ఓపెనర్, ముంబయి ఆటగాడు పృథ్వీ షా కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో ఇకపై ముంబయికి ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. దీంతో ‘నో అబ్జెక్షన్ సర్టిఫికేట్’ కోసం ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ)కు లేఖ రాశాడు. ఈ విషయాన్ని ఎంసిఎ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ”పృథ్వీ షా.. ఎంసిఎ నుంచి నుంచి ఎన్ఒసి కోరాడు. మేము త్వరలో దానిపై నిర్ణయం తీసుకుంటాము” అని సదరు అధికారి పేర్కొన్నారు. 2025 ఐపిఎల్ వేలంలో పృథ్వీ షాను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయని సంగతి తెలిసిందే.

**ఎంసిఎతో విభేదాలే కారణమా..?**

కొంత కాలంగా ముంబయి క్రికెట్ అసోసియేషన్‌తో పృథ్వీ షా విబేధాలు తలెత్తాయి. అందుకు ప్రధాన కారణం అతడిని జట్టు నుంచి తప్పించడమే. ఫిట్‌నెస్ సరిగా లేకపోవడంతో గతేడాది రంజీ ట్రోఫీ జట్టు నుంచి అతడిని ముంబయి సెలక్టర్లు పక్కన పెట్టారు. షా శరీరంలో అధికంగా ఫ్యాట్ ఉందని, బరువు ఎక్కువగా ఉన్నాడని ముంబయి టీం మెనేజ్‌మెంట్ సెలక్టర్లకు ఫిర్యాదు చేసింది. టీం మేనేజ్‌మెంట్ ఫిర్యాదు మేరకు అతడికి రెండు వారాల ప్రత్యేక ఫిట్‌నెస్ ప్రోగ్రామ్‌ను ఎంసిఎ సిఫార్సు చేసింది. కానీ సెలక్టర్లు ఆశించినంత ఫిట్‌నెస్‌ను షా సాధించలేకపోయాడు. దీంతో గతేడాది డిసెంబర్‌లో జరిగిన విజయ్ హాజారే ట్రోఫీలో కూడా షా భాగం కాలేదు. ఈ క్రమంలోనే ఎంసిఎతో పృథ్వీషా తెగదింపులు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పృథ్వీ షా ఇప్పటివరకు ముంబయి జట్టు తరపున 58 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 4556 పరుగులు చేశాడు. 65 లిస్ట్-ఎ, 117 టి20ల్లో ముంబయికి ప్రాతినిధ్యం వహించాడు.

## ఐపిఎల్ విజయోత్సవ వేడుకలకు

# బిసిసిఐ కొత్త మార్గదర్శకాలు

**ముంబయి :** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ విజయోత్సవాలకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఐపిఎల్ సీజన్-18 విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సిబి) విజయోత్సవాల్లో 11మంది అభిమానులు మృతిచెందిన దృష్ట్యా.. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఐపిఎల్ విజేతలు సెలబ్రేషన్స్‌కు తప్పని సరిగా ఈ నిబంధనలను పాటించాల్సిందేనని ప్రకటించింది. ఈ విషయాన్ని బోర్డు సెక్రెటరీ దేవజిత్ సైకియా సోమవారం వెల్లడించారు. అలాగే తొక్కిసలాట ఘటనను బిసిసిఐ తీవ్రంగా పరిగణి స్తోందని వెల్లడించారు.

**కొత్త మార్గదర్శకాలు..**

- టైటిల్ గెలిచిన 3 నుంచి 4 రోజుల తర్వాతే సెలబ్రేషన్స్ చేసుకోవాలి. - ఏదైనా వేడుకను నిర్వహించడానికి ముందు జట్లు బిసిసిఐ నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి.
- బోర్డు నుంచి ముందస్తు లిఖిత పూర్వకమైన అనుమతి లేకుండా ఈవెంట్‌లను నిర్వహించకూడదు. - నాలుగు అంచెల భద్రత తప్పనిసరి. - అన్ని వేదికల వద్ద, రవాణా సమయంలో మల్టీ లేయర్డ్ సెక్యూరిటీ ఉండాలి. - జిల్లా పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికారుల నుంచి అనుమతి పొందాలి. - ఈవెంట్ షెడ్యూల్ అంతటా ఆటగాళ్లకు, సిబ్బందికి రక్షణ కల్పించాలి. - ఎయిర్‌పోర్టు నుంచి ఈవెంట్ వేదిక వరకు భద్రత ఉండాలి. - వేడుకలు చట్టబద్ధంగా, సురక్షితంగా కొనసాగడానికి పౌర, చట్టాన్ని అమలు చేసే సంస్థలు అనుమతి ఇవ్వాలి.

# అనంతలో వ్యక్తి దారుణ హత్య



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 24:** అనంతపురం బళ్లారి బైపాస్ అన్న క్యాంటీన్ వద్ద వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు శివనంద(28) ది గార్లదిన్నె మండలం కోటంక గ్రామం. ఘటన స్థలంలో నగర డి.ఎస్.పి, ఫోర్త్ టౌన్ సిఐ జగదీష్, ఎస్ఐలు చేరుకొని పరి శీలించారు. మృతి దేహాన్ని ప్రభుత్వా సుపత్రికి తరలించారు. శివానందకు కూడేరు ప్రాంతానికి చెందిన యువతితో వివాహ మైంది. ఇటీవల గొడవల కారణంగా శివానంద భార్య మృతి చెందింది. తన కూతురును అల్లుడే హత్య చేశాడని శివానంద మామ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమో దవడంతో శివానంద జైలుకు వెళ్లి వచ్చాడు. జైలుకు వెళ్లి వచ్చిన శివానందపై కక్ష పెంచు కున్న యువతి కుటుంబ సభ్యులే హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# భర్త లేని జీవితం నాకు వద్దు...

## - విషం తాగి మహిళ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 24:** భర్త లేని జీవితం నరకప్రాయంగా మారింది. ఆయన లేని జీవితం తనకు వద్దు. అందుకే చనిపోతున్నా అంటూ ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటన మంగళవారం గుర్రంకొండ మండలంలో జరిగింది. బాధితురాలి కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ, పాలకూరలపల్లికి చెందిన లేట్ బాలాజీ భార్య శ్రీదేవి(28) ఏడాది క్రితం భర్త చనిపోవడంతో పిల్లలు, అత్త మామల పోషణ భారంగా మారింది. ఆర్థిక ఇబ్బందులు రోజు రోజుకు అధికమవడంతో ఆర్థిక ఇబ్బందులు అధికామయ్యాయి. దీంతో చావే చరణ్య మనుకుని భర్త లేని జీవితం నరకంగా భావించింది. విషం తాగి ఆత్మహత్యకు పాల్పడగా, కుటుంబీకులు ఆమెను వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా కి వెళ్ళాలని డాక్టర్లు రెఫర్ చేశారు. గుర్రంకొండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# క్రీడా భారతి జాతీయ కార్యదర్శి మధుమేఘనాథ్ పర్యటన



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 24:** అన్నమయ్య జిల్లా మదనపల్లె రెడ్డీస్ కాలనీలోని ఎస్వ్యూవీ స్పోర్ట్స్ అరేనా లో అన్నమయ్య జిల్లా క్రీడా భారతి సమావేశానికి జాతీయ క్రీడా భారతి సహ కార్యదర్శి మధుమేఘనాథ్ (కలకత్తా) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధుమేఘనాథ్ పలు సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా క్రీడా భారతి ముఖ్య ఉద్దేశం ఆటలు ఆడాలి, ఆనందంగా ఉండాలి, ఆరోగ్యంగా ఉండాలి అని తెలియ జేశారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కేంద్ర కమిటీలు ఏర్పాటుచేయాలని, క్రీడా కారులను క్రీడల్లో ప్రోత్సహించాలని తెలిపారు, అసోసియేషన్ లతో మమేకమై ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా భారతి రాష్ట్ర కార్యదర్శి ధనంజేయ రెడ్డి, సహ కార్యదర్శి సురేంద్ర, అన్నమయ్య జిల్లా క్రీడా భారతి అధ్యక్ష కార్యదర్శిలు, దిలీప్, నరేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ విజయకుమార్, విష్ణు చైతన్య, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మురళీధర్, మదనపల్లె కేంద్ర కార్యదర్శి బాలాజీ, షూటింగ్ బాల్ గోల్డ్ మెడలిస్ట్ యూసఫ్, బ్యాడ్మింటన్ కోచ్ మహేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు బాలాజీ, చలపతి రెడ్డి, మణి, గురులు పాల్గొన్నారు.

# సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలు



**రాప్తాడు -సూర్య వాస్తవం, జూన్ 24:** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే వ్యవసాయ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య తెలియజేశారు.రాప్తాడు మండల పరిధిలోని గొల్లపల్లి ఎం.చెర్లోపల్లి రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సంధర్భంగా ఏవో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ సంబంధించి ఈ కేవైసీ పెండింగ్ ఉన్నవాళ్ళు వెంటనే చేయించుకోవాలి అని అన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు అందించే వ్యవసాయ యంత్రాలను స్పేయర్లు పట్టలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఏ విధమైన సాంకేతిక సలహాలు అవసరమైనా వ్యవసాయ అధికారులు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.అంతేకాకుండా ఖరీఫ్ కాలంలో సాగు చేసేటటువంటి వేరుశనగ కంది పంటల సాగు సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు సుజిత రంజిత రాణి విఎఎ గౌస్ బాష ఎంపీఈఓ గంగరాజు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో

# కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

## - ఆధార్ కార్డులే లేని మొరవపల్లి గ్రామాన్ని సందర్శించిన అధికారులు





**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 24:**
మదనపల్లి ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్‌లో బసినికొండకు చెందిన తెలుగుదేశం నాయకులు యుగంధర్ చౌరవతో ఇప్పటివరకు ఆధార్ కార్డులు పొందని మొరవపల్లికి చెందిన 27 కుటు ంబాల వారు ఆధార్ కార్డు లేని విషయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ భాషా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎంపీడీవో, తహసిల్దార్ లకు మొరవపల్లి గ్రామస్తులకు ఆధార్ కార్డులతో పాటు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆదేశి ంచారు. దీనిపై స్పందించిన మండల అధికారులు మంగ ళవారం మొరవ పల్లి గ్రామాన్ని సందర్శించి, ఇప్పటివరకు ఆధార్‌కార్డులు పొందని కుటుం బాలను గుర్తించి, 27 కుటుంబాలు నివాస ముంటున్న మొరవ పల్లెలో 20 ఇళ్లకు పైగా విద్యుత్తు కనెక్షన్ లేవని, 40 మంది చిన్నారులు విద్యాభ్యాసానికి దూరంగా ఉన్నారని, తల్లికి వందనం అంద లేదని, ప్రభుత్వం నుండి పక్కా గృహాలు మంజూరు కాలేదని, మదనపల్లి పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మొరవపల్లె ప్రజలు అనాగరికంగా దుర్భర మైన జీవితాన్ని గడుపు తున్న విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియాకు వెల్లడించారు. గత వైసిపి నాయకుల పాలనలో సంక్షేమ అభివృద్ధికి ఆమడ దూరంలో జీవనం సాగిస్తున్న మొరవపల్లి గ్రామస్తుల తీరే నిదర్శనం అని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్, వీఆర్వో మహేష్, పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్, బొగ్గుల నరసింహులు, బొగ్గుల దుర్గా, మునీంద్ర, రమేస్, కిషోర్, శివ, అభిలు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే జగన్ పరామర్శలు

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతి-సూర్య వాస్తవం, జూన్ 24:**
రాజకీయ లబ్ధి కోసం జగన్మోహన్ రెడ్డి మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. అల్లరి మూకల జేజేల కోసం తన కారు కింద పడి కార్యకర్త ప్రాణాలు పోతున్నా పక్కకు లాగి పడేసి సింగయ్య చావుకు జగన్మోహన్ రెడ్డి కారకుడైయ్యారని ఆయన తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో విమర్శించారు. సింగయ్య కుంటుంబాన్ని పరామర్శించక పోవడంతోపాటు మరో కార్యకర్త గుండెపోటుతో మృతి చెందితే పట్టించుకోని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తల ప్రాణాలకు విలువ ఇవ్వని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. పరామర్శకు వెళ్ళే ముందు పోలీసుల సూచనలను జగన్ పక్కన పెట్టి బలప్రదర్శనకు దిగుతుండటంతో కార్యకర్తల ప్రాణాలు పోతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరుల నుంచి ప్రజలకు భద్రత అవసరమని ఆయన చెప్పారు. ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు ఇష్టానుసారం వ్యవహరిస్తే తొక్కినా రతీస్తామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు.

**ఉనికి కోసమే కరుణాకర్ రెడ్డి విమర్శలు: ఆరణి శ్రీనివాసులు**

తాను కానీ, ఎన్డీఏ కూటమి నాయకులు కబ్జాలకు, దౌర్జన్యాలకు పాల్పడి ఉంటే మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిరూపించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. కేవలం తన ఉనికిని కాపాడుకునేందుకే కరుణాకర్ రెడ్డి టిటిడిపైనా, ఎన్డీఏ కూటమిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైన్ షాపులు గత ప్రభుత్వ హయాంలో 24గంటలు ఓపెన్ చేసి నాసిరకం మద్యం అమ్మిన చరిత్ర కరుణాకర్ రెడ్డి మరిచిపోయినా ప్రజలు మరిచి పోలేదని ఆయన అన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిపాలన భవనం పెండింగ్ పనుల పూర్తికి చాణిక్య లాడ్జీ స్థలాన్ని అమ్మాలని ఎవరికీ లేదన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై కమిటీ వేసి ఆ కమిటీ సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామని చెబితే వైసిపి కార్పోరేటర్లే బల్లలు చరిచి మద్దతు ఇచ్చారని ఆయన చెప్పారు.

వైసిపి కార్పోరేటర్లకు తాను వత్తాసు పలక లేదన్నారు. కరుణాకర్ రెడ్డి వైఖరితోనే వైసిపి కార్పోరేటర్లు జనసేన, టిడిపిలోకి వచ్చారని ఆయన తెలిపారు. టౌన్ బ్యాంక్ లో జరిగిన అక్రమాలపై అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని, కొందరు డైరక్టర్లు అప్రూవర్స్‌గా మారి నిజాలు చెప్పారని ఆయన చెప్పారు. త్వరలోనే బ్యాంక్ డబ్బు దోచుకున్నావాళ్ళు శిక్షను అనుభవిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ, మునస్వామి, ఆకేపాటిసుభాషిణి, అనీల్ రాయల్, హేమ కుమార్, వెంకటేష్, జానకిరామ్, పగడాల మురళీ, రాధా తదితరులు పాల్గొన్నారు.




## 21వ రోజు మున్సిపల్ ఇంజనీరింగ్

# కార్మికుల నిరసన, మానవహారం



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 24:**
21 వ రోజు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పట్టణంలో మానవ హారంతో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైన ప్రభుత్వం కళ్ళు తెరిచి తమ వైపు చూసి న్యాయ మైన డిమాండ్లను పరిష్కరి ంచాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం, టెక్నికల్ సిబ్బందికి 29200 నాన్ 24500 ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అంద జేయాలని డిమాండ్ చేశారు. విధుల బహిష్కరణతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం దిగి వచ్చి తమ డిమాండ్లను పరిష్కారం చేయక పోతే విధులు బహిష్కరణ కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు ఎస్ కె రెడ్డప్ప, నాగరాజు,బాబు బాలకృష్ణ, సజాద్, కుమార్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# నిర్బంధిత ద్విచక్ర వాహనాల స్క్రాప్ వేలం

## - రూ.1,01,600 నగదు వసూలు

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, జూన్ 24:** అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల స్క్రాప్ వేలం పాట వేసినట్టు సీఐ ఎన్.జగదీష్ తెలిపారు.దీనికి సంబంధించిన బహిరంగ వేలంపాటలో రూ.1,01,600 నగదు వసూలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ పి. భాస్కర్ నాయుడు, వీఆర్వోలు, గుజిరి నిర్వాహకులు, మోటార్ సైకిల్ వర్క్ షాప్ మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )